News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :2 | ఖమ్మం | గురువారం ఫిబ్రవరి 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణలో 72వ మిస్ వరల్డ్ పోటీలు..

- హైదరాబాద్‌లోనే మిస్ వరల్డ్ 72 ప్రారంభ, ముగింపు వేడుకలు
- 'బ్యూటీ విత్ ఏ పర్సన్' అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు
- ఈ ఏడాది మే 7వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోటీలు




72వ మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ వేదిక కానుంది.. మే 7 నుండి మే 31 వరకు జరగనున్న ఈ వేడుకలను హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు టూరిజం శాఖ సెక్రెటరీ స్మిత సబర్వాల్, మిస్ వరల్డ్ సంస్థ సీఈఓ జూలియా మొర్లే వెల్లడించారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ ప్రారంభ, ముగింపు వేడుకలు, గ్రాండ్ ఫినాలే నిర్వహించనున్నామని..

వివరాలు 2లో..




- తెలంగాణ ప్రజల కోసం బీఆర్ఎస్ మాత్రమే పోరాడగలదు: కేసీఆర్
- తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న కేసీఆర్
- ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం

## త్వరలో ఉపఎన్నికలు..
# సిద్ధంగా ఉండండి



- ఈసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా
- ఒక్కసారి ఓడిపోయినంత మాత్రాన బీఆర్ఎస్‌కు ఏమీ కాదన్న కేసీఆర్
- భవిష్యత్తులో కాంగ్రెస్ మళ్లీ గెలవదని జోస్యం
- ముఖ్యమంత్రిపై ఇంత త్వరగా వ్యతిరేకత వస్తుందని ఊహించలేదన్న కేసీఆర్

వివరాలు 2లో..

హైదరాబాద్:రాష్ట్రంలో ఉపఎన్నికలలు వస్తాయి..సిద్దంగా ఉండాలని యువ నేతలకు పిలుపునిచ్చారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. తెలంగాణలో మళ్లీ మనదే అధికారం..మీరే ఎమ్మెల్యేలు..భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలన్నారు కేసీఆర్. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు తీర్పు రాబోతుంది.. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఖచ్చితంగా ఎన్నికలు వస్తాయి.. ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అంటూ యువనేతలను సంసిద్ధం చేశారు కేసీఆర్. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.

## ఏపీ, తెలంగాణకు అమిత్ షా శుభవార్త

- 2024లో ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన 5 రాష్ట్రాలకు రూ. 1554.99 కోట్లు
- అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ
- నిధుల మంజూరుకు ఆమోదం
- ఏపీకి రూ. 608.8 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు

వివరాలు 2లో..



### ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా...
## నేడు ప్రమాణ స్వీకారం

- ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం
- నూతన సీఎం ఎవరంటూ కొనసాగిన ఉత్కంఠ
- సాయంత్రం ఢిల్లీ బీజేఎల్పీ సమావేశం
- రేఖా గుప్తా సీఎంగా ఏకగ్రీవ నిర్ణయం
- డిప్యూటీ సీఎంగా పర్వేశ్ వర్మ... స్పీకర్ గా విజయేంద్ర గుప్తా!

వివరాలు 2లో..



## కేసీఆర్ 14 నెలలు అజ్ఞాతంలో ఉన్నారు

- అజ్ఞాతంలో ఉన్న కేసీఆర్‌కు అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్న
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా
- కేసీఆర్ సీజనల్ రాజకీయ నాయకుడని ఎద్దేవా



14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న కె. చంద్రశేఖర రావుకు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎలా కనిపిస్తుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు.

వివరాలు 2లో..

## ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు

- ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరు కానున్న చంద్రబాబు
- ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ



ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకానున్నారు. ఈ క్రమంలో ఆయన కొద్దిసేపటి కిందట ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీలో సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం చంద్రబాబు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు భేటీ కానున్నారు. కాగా, ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాసేపట్లో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ను బీజేపీ నేతలు కలవనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీని ఆహ్వానించాలని కోరనున్నారు.

## చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తా




- గుంటూరు మిర్చియార్డులో పర్యటించిన జగన్
- ఈసీ ఆదేశాలను లెక్కచేయని వైనం
- మళ్లీ వచ్చేది వైసీపీ అని ధీమా

వివరాలు 2లో..

## శ్రీశైలం, సాగర్‌లలో ప్రస్తుత నీరంతా మాదే

- ఏపీ ఇప్పటికే తన వాటాకు మించి వినియోగించుకుంది
- ఇంకా తీసుకుంటోంది.. చర్యలు తీసుకోండి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ లేఖ

వివరాలు 2లో..



## అసెంబ్లీకి వెళ్లి పాలక పక్షాన్ని నిలదీసే ధైర్యం జగన్ కు లేదు

- విజయవాడ జైల్లో వంశీని పరామర్శించిన జగన్
- నేరస్తులను పరామర్శించే జగన్ కు అసెంబ్లీకి వెళ్లేందుకు ముఖం చెల్లడంలేదని విమర్శలు
- ప్రజలు 11 మందిని గెలిపిస్తే అసెంబ్లీకి వెళ్లకుండా మారాం చేస్తున్నారంటూ ట్వీట్




వైసీపీ అధినేత జగన్ నిన్న విజయవాడ జైలుకు వెళ్లి వల్లభనేని వంశీని పరామర్శించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. జగన్ కు నేరస్తులను, దౌర్జన్యం చేసిన వాళ్లను జైలుకెళ్లి పరామర్శించేందుకు సమయం

వివరాలు 2లో..

## 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్



- మార్చి 31 వరకు గడువు
- అక్రమ లే అవుట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు అనుమతి
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే ఫీజు చెల్లించవచ్చు
- మంత్రులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25% రాయితీ ఇవ్వనుంది. పైగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్

వివరాలు 2లో..

## జగన్ పై నల్లపాడు పీఎస్ లో కేసు నమోదు



వైసీపీ అధినేత జగన్ గుంటూరు మిర్చి యార్డులో పర్యటించడంపై కేసు నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, పర్యటనకు రావొద్దని ఈసీ, జిల్లా కలెక్టర్ చెప్పినప్పటికీ... జగన్ మిర్చి యార్డు పర్యటనకు వచ్చారు. ఈ నేపథ్యంలో, ఆయనపై గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈసీ, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు బేఖాతరు చేస్తూ మిర్చి యార్డులో కార్యక్రమం నిర్వహించారంటూ... జగన్, అంబటి రాంబాబు, కొడాలి నాని, తదితరులపై కేసు నమోదు చేశారు.

- గుంటూరు మిర్చి యార్డులో జగన్ పర్యటన
- ఎమ్మెల్సీ కోడ్ ఉన్నా పర్యటనకు వచ్చారంటూ కేసు
- మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు నమోదు చేసిన పోలీసులు

# త్వరలో ఉపఎన్నికలు.. సిద్ధంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

అక్కడ యువ నేతలనుద్దేశించి మాట్లాడారు. పార్టీ కష్టనష్టాలను యువనేతలకు వివరించారు కేసీఆర్. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతు.. ప్రభుత్వంపై ప్రజల్లో ఇంత తొందరగా వ్యతిరేకత వస్తుందనుకోలేదు.. బీఆర్ ఎస్ హయాంలో ప్రతి సంవత్సరం రాష్ట్రఆదాయం పెంచుకుంటూ పోయాం..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుంది..అప్పటి అధికారులే ఇప్పుడూ ఉన్నారు. అయినా ఈ ప్రభుత్వానికి పనిచేయించుకోవడం రావడం లేదని విమర్శించారు కేసీఆర్.

తెలంగాణ ప్రజల కష్టనష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసని, వారి కోసం మన పార్టీ మాత్రమే పోరాడగలదని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గురించి, ప్రజల గురించి బీఆర్ఎస్ మాత్రమే ఆలోచించగలదని అన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.దశాబ్దాల పాటు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ, కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకోవడానికి పోరాటం చేయాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ తదితర అంశాలపై చర్చించారు. పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానంపై కేసీఆర్ వివరించారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం, అధికారంలోకి వచ్చాక తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని కూడా వివరించారు.

**ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభ**

ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. పార్టీ రజతోత్సవ వేడుకలను ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ కమిటీలను వేయాలని నిర్ణయించారు. కమిటీల ఇంఛార్జి బాధ్యతలను హరీశ్ రావుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు.

# తెలంగాణలో 72వ మిస్ వరల్డ్ పోటీలు..

- మొదటి పేజి తరువాయి

ఈ పోటీల్లో 120 దేశాల నుంచి యువతులు పాల్గొనున్నట్లు తెలిపారు.

కాగా.. 2024లో 71వ మిస్ వరల్డ్ పోటీలు ముంబైలో జరిగాయి. 28 ఏళ్ళ తర్వాత 71వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిధ్యం ఇచ్చింది ఇండియా. ఈ పోటీలో జెక్ రిపబ్లిక్ కి చెందిన క్రిస్టినా పీజ్కోవా మిస్ వరల్డ్ గా గెలుపొందింది. 1996లో మొదటిసారి ఇండియాలో మిస్ వరల్డ్ పోటీలు జరగగా ఈ పోటీల్లో గ్రీస్‌కి చెందిన ఇరెనా స్క్లీవా కిరీటాన్ని గెలుచుకుంది. ఈ పోటీల్లో భారత్ టాప్ 5లో నిలిచింది. ఆ తర్వాత ఇప్పుడు మళ్ళీ ఈ మిస్ వరల్డ్ పోటీలకు ఇండియా వేదిక కానుందని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ అండ్ సీఈఓ జూలియా మూర్లే తెలిపారు.

ప్రపంచ దేశాల అందగెత్తలు పాల్గొనే మిస్ వరల్డ్ పోటీలు ఈసారి మన హైదరాబాద్ లో జరగనున్నాయి.ప్రపంచంలోని అందగత్తెలు అందరూ ఓ చోట చేరడం.. అందులో ఒకరు విన్నర్ అవ్వడం. ఈ వేడుకని చూసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధమవ్వడం.. ఇలా ఉంటుంది ప్రతి సంవత్సరం పరిస్థితి. అందాల పోటీల్లో ఏ దేశపు అందగత్తె కిరీటాన్ని అందుకుంటుందని అందరూ కూడా ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఆ కాంపిటీషన్ వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటారు. ఈ నేపథ్యంలోనే ఈ సంవత్సరం మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ లో జరగనున్నాయి.

**మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్**

వార్షిక మిస్ వరల్డ్ ఫైనల్స్‌ను పర్యవేక్షించే బాధ్యత కలిగిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్, పోటీని ప్రపంచంలోనే అతిపెద్ద ఈవెంట్‌లుగా మార్చింది. ఈ సంస్థ వికలాంగులు .. వెనుకబడిన పిల్లలకు సాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థల నుంచి విరాళాలు సేకరించింది . 100 కంటే ఎక్కువ దేశాలలో ఫ్రాంచైజీలతో, మిస్ వరల్డ్ అందాన్ని మించిన ప్రపంచ వేదికగా మారుతుంది.

# శ్రీశైలం, సాగర్‌లలో ప్రస్తుత నీరంతా మాదే

శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీళ్లన్నీ తమకే చెందుతాయని తెలంగాణ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే తన వాటాకు మించి వినియోగించుకుందని, ఈ పరిస్థితుల్లో ప్రేక్షక పాత్ర పోషించకుండా తగు చర్యలు తీసుకోవాలని కృష్ణా బోర్డును కోరింది. నాగార్జునసాగర్ నుంచి, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ ఇప్పటికీ నీటిని తీసుకుంటోందని, ఆ రాష్ట్రానికి కేటాయించిన దానికంటే మించి వాడుకొన్నా మళ్లీ నీటి వినియోగ ప్రణాళిక ఇమ్మని రెండు రాష్ట్రాలను కోరడం ఆశ్చర్యంగా ఉందని పేర్కొంది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ బుధవారం కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి ఆఖరులో తీసుకొన్న నిర్ణయాల్లో నీటి వినియోగం, కేటాయింపునకు సంబంధించిన అంశాలను 17న బోర్డు లేఖ ద్వారా తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌కు 66 శాతం వాటాగా పేర్కొని మొత్తం నీటి లభ్యతలో ఆ రాష్ట్రం వాటా 666.68 టీఎంసీలని, తెలంగాణ వాటా 34 శాతంగా 343.446 టీఎంసీలని వెల్లడించింది. ఫిబ్రవరి 11 వరకు నీటి వినియోగాన్ని పరిగణనలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్‌కు 27.03, తెలంగాణకు 131.75 టీఎంసీల మిగులు ఉందని, ఈ నీటి వినియోగానికి ప్రణాళిక ఇవ్వాలని కోరింది. అయితే ఫిబ్రవరి 11 వరకు సాగర్‌లో కనీస నీటిమట్టంపైన 63.6, శ్రీశైలంలో 30.8 ఉన్నట్లు బోర్డు లేఖలో తెలిపింది. రెండు రిజర్వాయర్లలో ఉన్నది 94.4 అయితే, రెండు రాష్ట్రాలకు కలిపి 158.78 టీఎంసీల నీరెక్కడి నుంచి వస్తుందని, కేటాయించిన దానికంటే 64 టీఎంసీలకు పైగా తక్కువగా ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రిజర్వాయర్ల నుంచి ఎక్కువగా నీటిని వాడుకోవడం వల్లే ఇలా జరిగిందని వివరించింది. ఉమ్మడి రిజర్వాయర్లలో ఎవరికి ఎన్ని నీళు ..న్నాయో చెప్పకుండా నీటి వినియోగ ప్రణాళిక ఇమ్మని బోర్డు కోరడం ఏ మాత్రం సమంజసం కాదని అభిప్రాయపడింది. తుంగభద్ర, సుంకేశుల, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ, గాజుల దిన్నెలో ఉన్న 51.756 టీఎంసీల నుంచి ఆంధ్రప్రదేశ్ 27.03 టీఎంసీలు వాడుకోవాలి తప్ప ఉమ్మడి రిజర్వాయర్లయిన శ్రీశైలం, సాగర్‌ల నుంచి కాదని పేర్కొంది. ఈనెల 18 నాటికి ఉమ్మడి రిజర్వాయర్ల నుంచి 36.67 టీఎంసీలు ఎక్కువగా వాడుకొందని వివరించింది. ఇప్పటికీ రోజూ సాగర్ కుడికాలువ నుంచి పదివేల క్యూసెక్కులు, శ్రీశైలం నుంచి ఒకటిన్నర టీఎంసీల నీటిని తీసుకుంటోందని, వెంటనే నిలిపివేయాలని కోరింది.

**శ్రీశైలం ప్లంజ్‌పూల్ వద్ద చర్యలకు వినతి**

శ్రీశైలం ప్లంజ్ పూల్ వద్ద జరిగిన నష్టాన్ని పరిశీలించి అత్యవసర చర్యలు తీసుకోవాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీని(ఎన్డీఎస్‌ఏను) తెలంగాణ కోరింది. ప్లంజ్‌పూల్ వద్ద పరిస్థితి రోజు రోజుకు ఆందోళనకరంగా మారుతోందని, తక్షణ చర్యలు తీసుకోకపోతే డ్యాంకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని రాష్ట్ర డ్యాం సేఫ్టీ అథార్టీ బుధవారం ఎన్డీఎస్‌ఏకు లేఖ రాసింది. విద్యుదుత్పత్తికి, సాగు, తాగు నీటికి, వరద నియంత్రణకు శ్రీశైలం రిజర్వాయర్ అత్యంత కీలకమైనదని, ఈ డ్యాం దెబ్బతింటే జరిగే నష్టం ఊహించలేనిదని, నిపుణులను వెంటనే పంపి తాత్కాలిక చర్యలను తీసుకోవాలని కోరింది.

# 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్

- మొదటి పేజి తరువాయి

చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఈ రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుంది. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారిలతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. అనుమతి లేని లే అవుట్లలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో వాటిని కొనుగోలు చేసినవారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకుండా పోయింది. వీరందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ... ప్లాట్లకు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశమిచ్చింది. వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పెండింగులో ఉన్నవారితో పాటు.. లే అవుట్లలో విక్రయం కాకుండా పెద్దసంఖ్యలో మిగిలిన ప్లాట్లకు కూడా క్రమబద్ధీకరణ పథకం అమలయ్యేలా వెసులుబాటు కల్పించింది. ఉదాహరణకు లే అవుట్‌లో 10% ప్లాట్లు రిజిస్టర్ అయి.. మిగిలిన 90% ప్లాట్లు రిజిస్టరు కాకుంటే ఎల్ఆర్ఎస్ కింద వాటి క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు. ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి, విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రుసుంలో రాయితీ లభిస్తుంది. "పేదలు నాలుగేళ్ళుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని మంత్రులు సూచించారు. ఎల్ఆర్ఎస్ అమల్లో పలు వెసులుబాట్లు కల్పిస్తున్నందున నిషేధిత జాబితాలోని భూముల్లో ఉన్న ప్లాట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఇకపై సెమిస్టర్ వారీగా రీయింబర్స్‌మెంట్ నగదు

ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును సెమిస్టర్ వారీగా కళాశాలల ఖాతాల్లో జమ చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న రూ.4 వేల కోట్ల బకాయిలను కూడా రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడ్డాక విడతల వారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతిలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో రూ.7.5 కోట్లతో నిర్మించిన ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ మైదానం, ఏరోబిక్స్, తైక్వాండో, యోగా కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఇండోర్ మైదానంలో క్రీడాకారిణులతో సరదాగా షటిల్ ఆడారు. అదే ప్రాంగణంలోని పద్మావతి ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ మూడో సంవత్సరం విద్యార్థినులతో ఆకస్మికంగా భేటీ అయ్యారు. పరిశోధనలు, ఆవిష్కరణలపై యువత దృష్టి పెట్టాలని మంత్రి కోరారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి దక్కేలా ఇక్కడి విద్యార్థినులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు రాణించేలా వర్సిటీల విద్యా విధానంలో సమూల మార్పులు తెస్తామన్నారు. ప్రభుత్వంతోపాటు ప్రైవేటు ఇంజినీరింగ్ విద్యను కూడా సమాంతరంగా అభివృద్ధి చేసి మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. రేణిగుంట, కడపల్లో ఎలక్ట్రానిక్ క్లస్టర్లు ఏర్పాటు చేశామని.. కొత్త పరిశ్రమలు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నామని పేర్కొన్నారు. జగన్‌పై చేసిన పోరాటం కంటే మూడు రెట్లు అధికంగా.. విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం చంద్రబాబుతో పోరాడుతున్నానని లోకేశ్ వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, వీసీ ఆచార్య ఉమ పాల్గొన్నారు.

**కుటుంబ సాధికార సారథిలో నమోదైతేనే తెదేపాలో పదవి**

నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.. తెదేపాలో త్వరలో నూతన విధానం తెస్తున్నామని వెల్లడించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి నుంచి బూత్ కమిటీ సభ్యుల వరకూ అందరూ కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్)లో నమోదు చేసుకునేలా చర్యలు చేపడుతున్నామన్నారు. పార్టీలో పదవి కావాలన్నా, ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులు పొందాలన్నా కేఎస్ఎస్‌లో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా 120 మంది ఓటర్లతో కూడిన కేఎస్ఎస్‌ను కలవాలని చెప్పారు. త్వరలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, అనంతరం గ్రామ, పట్టణ కమిటీలను నియమిస్తామన్నారు.' సీఎం ఆదేశాల మేరకు ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట తెదేపా శ్రేణులతో సమావేశమవ్వాలని నిర్ణయించుకున్నా.సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఎవరు బాగా పనిచేశారో తెలుసుకుని వారికే పదవులు ఇస్తాం. మంగళగిరిలో 180 శాశ్వత, లక్ష సాధారణ సభ్యత్వాలు నమోదు చేయించాం. తిరుపతిలో ఆ స్థాయిలో చేయలేదు. తెలుగుదేశం శ్రేణుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించేందుకు పార్టీ కేంద్ర కార్యాలయంలో కెరీర్ కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం' అని లోకేశ్ వివరించారు.

# ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా... నేడు మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం

ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్న ఉత్కంఠకు బీజేపీ హైకమాండ్ తెరదించింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పేరును ఖరారు చేశారు. రేఖా గుప్తా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రేఖా గుప్తా గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ వార్తలు వినిపించాయి. అయితే, అనూహ్య రీతిలో బీజేపీ అధిష్ఠానం రేఖా గుప్తాను సీఎంగా ఎంపిక చేసింది. ఈ సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, కేజ్రీవాల్ ను మట్టికరిపించడంద్వారా పెను సంచలనం సృష్టించిన పర్వేశ్ వర్మను డిప్యూటీ సీఎం పదవి వరించింది. స్పీకర్ గా విజయేంద్ర గుప్తాను ఎంపిక చేశారు. రేపు సీఎంతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయి. 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దాంతో రేపటి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం 12.35 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది.

# ఏపీ, తెలంగాణకు అమిత్ షా శుభవార్త

రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుభవార్త తెలిపారు. 2024లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన ఐదు రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) కింద రూ. 1554.99 కోట్ల అదనపు సహాయం అందించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ ఈ నిధుల మంజూరును ఆమోదించింది. ఇక మొత్తం రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.8 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు రూ. 170.99 కోట్లు ఇవ్వాలని ఉన్నత స్థాయి కమిటీ నిర్ణయించింది.

# చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తా: జగన్

గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనకు వైసీపీ అధినేత జగన్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పర్యటనకు అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన తన పర్యటనకు వెళ్లారు. జగన్ తన పర్యటన సందర్భంగా మిర్చి రైతులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్ష నేత అయిన తనకు ప్రొటోకాల్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అంటూ... కనీస పోలీస్ భద్రతను కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో మిర్చి రైతులకు అత్యధిక మద్దతు ధర ఇచ్చామని జగన్ చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడేందుకు వస్తుంటే... తనను అడ్డుకున్నారని మండిపడ్డారు. మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని... అప్పుడు చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తామని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు చంద్రబాబుకి పట్టడం లేదని విమర్శించారు.జగన్ గుంటూరు పర్యటనకు ఈసీ అనుమతిని నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని తెలిపింది. అయినా ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి జగన్ గుంటూరు పర్యటన చేపట్టారు. ఈనాటి పర్యటనపై ఈసీ తదుపరి చర్యలు తీసుకుంటుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# కేసీఆర్ 14 నెలలు అజ్ఞాతంలో ఉన్నారు

- మొదటి పేజి తరువాయి

ఆయన సీజనల్ రాజకీయ నాయకుడని ఎద్దేవా చేశారు.

ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకు రాలేదని విమర్శించారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూ భారతి బిల్లు, మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కేసీఆర్ హాజరు కాలేదని మండిపడ్డారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కూడా కేసీఆర్ రాలేదని గుర్తు చేశారు. మేం ఏదైనా తప్పులు చేస్తే ఎత్తి చూపాలని ప్రజలు కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ప్రజాతీర్పును గౌరవించింది లేదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల కాలంలో తెలంగాణలో తిరోగమనంలోకి ఎలా వెళ్లిందో తెలుస్తుందనే రావడం లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ సమాజం ఆయనను క్షమించదని అన్నారు.

# అసెంబ్లీకి వెళ్లి పాలక పక్షాన్ని నిలదీసే ధైర్యం జగన్ కు లేదు

- మొదటి పేజి తరువాయి

ఉంటుంది కానీ... ప్రజల కోసం అసెంబ్లీకి వెళ్లేందుకు మాత్రం ముఖం చెల్లదు అని ధ్వజమెత్తారు. ప్రెస్ మీట్లు పెట్టి పురాణం అంతా చెప్పే తీరిక దొరుకుతుంది కానీ... అసెంబ్లీలో పాలకపక్షాన్ని నిలదీసే ధైర్యం జగన్ కు లేదని విమర్శించారు.

"ప్రజలు 11 మందిని గెలిపిస్తే అసెంబ్లీకి రాకుండా మారాం చేసే వైసీపీ అధ్యక్షుడికి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ప్రజల మధ్య తిరిగే అర్హత లేదు. ప్రజల సమస్యల మీద మాట్లాడే నైతికత అసలే లేదు. ఈసారైనా వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాం అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి. ఈసారి కూడా అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేకుంటే వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## భద్రాచలం పట్టణంలో చైన్ స్నాచింగ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 19,** మహిళ మెడలో ఉన్న గొలుసు గుర్తుతెలియందుండగలు లాక్కు వెళ్లిన సంఘటన బుధవారం భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... భద్రాచలం పట్టణంలోని ఇందిరా మార్కెట్ రోడ్డులో గల కిరాణా దుకాణంలో వాటర్ బాటిల్ కొనడానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు షాప్ యజమానురాలు మెడలో సుమారు 7తులాల బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారు. వెంటనే బాధితులు 100కు డయల్ తెలియజేయడంతో అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నట్లు సమాచారం.తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది.

## చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి అభినందన.

- పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం.
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.

## నేను ఏ తప్పు చేయలేదు అన్యాయంగా నా మీద నిందలు వేస్తున్నారు. మానసికంగా కూనీ చేస్తున్నారు. ధర్మసాగర్ మహిళా సంఘాలు. పుట్ట పద్మ వివో



**సి కె న్యూస్ ఫిబ్రవరి 19 హనుమకొండ జిల్లా ,ధర్మసాగర్ మండలం, ప్రతినిధి కమలాకర్.**స్థానిక ధర్మసాగర్ గ్రామం లో పుట్ట పద్మ పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తూ మహిళా సంఘాలలో ఎటువంటి అవకతవకలు చేయలేదని తెలియపరుస్తూ తన బాధను అంత వ్యక్తపరిచినారు. పుట్ట పద్మ సిరి గ్రామక్య సంఘం లో 2007 నుండి 12 సంఘాలతో వివో ప్రారంభించుకొని విధులు నిర్వహిస్తున్నాను. 12 సంఘాల నుండి 30 సంఘాల వరకు ఏర్పాటు చేసుకున్నాను. 2018 సంవత్సరంలో మా సంఘాలకు శ్రీనిధి నుండి లోన్స్ మంజూరు అయినవి. 2018 – 2019 వరకు సంఘాలు రెగ్యులర్ గా ఉన్నాయి. కరోనా సమయంలో 2019– 2020, 2021 సమయంలో డిఫాల్ట్ అయినాయి, ఆగస్టు నెల 2021 సంవత్సరంలో మా వివో లోని సంఘాలకు ప్రభుత్వం నుండి పావలా వడ్డీ రుణాలు 12,74,388 రూపాయలు మంజూరు అయినవి. ఇట్టి డబ్బులు అప్పుడు ఉన్న శ్రీనిధి మేనేజర్ వెంకటేష్ , సీసీ కవిత 9,20,000 రూపాయలు వివోఖాతా నుండి శ్రీనిధి ఖాతాకు ఎన్ పి ఏ సంఘాలకు అడ్జస్ట్మెంట్ చేయించడ మైనది. దాని తాలూకు ఎవిడెన్స్ పత్రికా విలేకరులైన మీ ముందు ఉంచినాను. 2021 అక్టోబర్ నెలలో సిరి గ్రామక్య సంఘాలలోని సంఘాలకు శ్రీనిధి లోన్స్ మంజూరు అయినవి. సంఘాలకు లోన్స్ చేయిస్తూ సంఘ సభ్యుల ఖాతాలో పడిన అమౌంట్ను శ్రీనిధి మేనేజర్ వెంకటేష్ సార్ ఎన్ పి ఏ లెక్క ప్రకారం లెక్కలు చేసి సంఘాలకు ఇవ్వడం జరిగింది. అట్టి డబ్బులు సంఘాలపై వసూలు చేసుకుంటూ విఎల్ఆర్ లు సంఘాలకు ఇవ్వడం 16 సంఘాలకు 9,73,167 రూపాయలు ఇవ్వడం అయినది ఐదు సంఘాలకు ఒక 1, 33,251 రూపాయి అడ్జస్ట్మెంట్ చేయించడం జరిగింది. 1,67,970 రూపాయలు మాత్రము ఐదు సంఘాలకు ఇవ్వాలి. ఇట్టి డబ్బులు 2019 నుండి బకాయిపడిన సంఘాలపై ఉన్నవి. ఇది నిజము ఇట్టి విషయమును మహిళా సంఘాలు రాద్ధాంతం చేస్తూ నన్ను సంఘంలో, సమాజంలో ఇబ్బంది పెట్టాలని, కలెక్టర్ వద్దకు వెళ్లి ,లేనిపోని అబద్ధాలు చెప్పి మానసికంగా నన్ను ఇబ్బంది పెడుతున్నారు. మహిళా సంఘాలు ఏర్పరచినటువంటి కమిటీలు నిజ నిర్ధారణ చేసినప్పుడు దానికి కట్టుబడి ఉంటానని, నాపై ఎటువంటి నిజనిర్ధారణ జరగక ముందే నన్ను దోషిగా చూపెట్టడం సరికాదు నా వద్దనే తప్పు జరిగిందని తెలిస్తే నేను బాధ్యత వహించి మహిళా సంఘాలకు న్యాయం చేస్తాను. ఇట్టి విషయము తేలకముందు మహిళా సంఘాలు తొందరపాటుతో నన్ను బదునాం చేస్తున్నారు . నాపై అధికారులు నామీద ఎట్టి చర్యలు తీసుకున్న వారికి నేను సహకరిస్తానని, నా జీవితంతో మహిళా సంఘాలు ఆడుకోవద్దని, దయచేసి తెలియపరుస్తున్నాను. నన్ను ఇందులో ఇరికించాలని , నేనంటే పడని , నాపాలివారు పుట్ట ప్రశాంత్ పుట్ట రజనీకాంత్ గంగారపు శ్రీనివాస్, వీరి మాయలో మహిళా సంఘాలు పడి ఇలా నన్ను ఇబ్బంది పెడుతున్నారు. దయచేసి మహిళా సంఘాలు వారి మాయలో పడవద్దు అని ఆలోచించాలని అన్నారు.

# కేంద్రంది ప్రజా వ్యతిరేక బడ్జెట్.

- బడ్జెట్పై కేంద్రం పునరాలోచించాలి.
- ప్రజలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్లో చేర్చాలి.
- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తే చూస్తూ ఊరుకోం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**కొత్తగూడెంలో కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్న వర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రెవేశ పెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలాయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పేదాలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రం కు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాల కు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉధృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వర్రావు, న్యూ డెమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు



**సి కె న్యూస్ ఫిబ్రవరి 19 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడమైనది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ దండోరా 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో సహకరించిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలు,వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, పోలీసు , ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

ఎస్సీ వర్గీకరణ ఆగస్టు 1 వ తేదీ 2024 రోజున సుప్రీంకోర్టు పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేసినది తీర్పు వెలువడిన అర్ధ గంట సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని చెప్పడం జరిగినది .రిటైర్డ్ జడ్జ్ షమీం అక్తర్ తోఏక సభ్య కమిషన్ వేయించి సుమారు నాలుగు నెలల కాల వ్యవధిలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం జరిగినది. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో జరిగిన లోపాలను గురించి వాటిలో సరిదిద్దాల్సిన అంశాల మీద మందకృష్ణ మాదిగ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇచ్చి ఎస్సీ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ ఇచ్చిన సలహాలు సూచనలను స్వీకరించి లోపాలను సవరిస్తానని మాదిగ , ఉపకులాలకి న్యాయం చేస్తానని మాట ఇవ్వడమైనది. రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా దండోరా ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నాం.

జరగబోయే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి కుల, మత, భేదం లేకుండా ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉంది ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎండి శంషుద్దీన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు, హనుమకొండ మనోజ్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ భాస్కర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిలుక రాజు ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి, కొట్టే శంకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే అబ్బాస్, పుట్ట నరేష్, రిపిక మహేష్,కామపాటి స్వామి, చిలుక అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో 10వ తరగతి అంతర్గత మార్కుల మూల్యాంకన

**ఫిబ్రవరి 20 ( సీ కే న్యూస్) చేగుంట :**పదవ తరగతి పరీక్షలు, వచ్చే నెలలో వచ్చే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థుల అంతర్గత మూల్యాంకణం కోసం అధికారుల ఆదేశాలతో రెడ్డీ పల్లి గజేటెడ్ హెచ్ఎం గంగ బాయి,ధనుంజయ్, రాజులు విద్యార్థుల మార్కుల లిస్టులు తనిఖీ చేసి విద్యార్థులను అభినందించారు, ఈ కార్యక్రమంలో కరీంనగర్ పాఠశాల గజిటెడ్ హెచ్ఎం గంగారావు, జగన్ లాల్, పెంటగౌడ్, విజేందర్ రెడ్డీ, కృష్ణమూర్తి, సంధ్యా రాణి, సునీత, వాణి తదితరులు పాల్గొని



వారికీ వివరాలు తెలిపారు

## శివాజీ జయంతి వేడుకలో జర్నలిస్టులు



**ఫిబ్రవరి 20 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కేంద్రంలో 19,02,2025 బుధవారం నాడు జర్నలిస్టు ఆధ్వర్యంలో, చత్రపతి శివాజీ కాశ్య విగ్రహానికి,పూలమాల వేసి నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,వడ్ల నవీన్, జనం న్యూస్,రిపోర్టర్,అన్నం ఆంజనేయులు,ఆంధ్రప్రభ దినపత్రిక,అన్నం మహేష్,రాజ్ న్యూస్ దినపత్రిక, చౌదరి శ్రీనివాస్, వే టు న్యూస్ రిపోర్టర్,సోమ ప్రవీణ్, సూర్యుడు రిపోటర్,కశబోయిన,మహేష్, పాల్గొన్నారు,

## శ్రీ స్వామి వివేకానంద అనాధ ఆశ్రమం 12వ పుష్కర కాలం వార్షికోత్సవ వేడుకలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 19** : 2014వ సంవత్సరంలో భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి రోజున శ్రీ స్వామి వివేకానంద వృద్ధాశ్రమం 14 మంది వృద్ధులతో ఏర్పాటు చేయడమైనది. వారందరికీ పిల్లలు ఉన్న రోడ్డు మీద అనాదులుగా వదిలేశారు, ఆ మాతృమూర్తులకు ఆశ్రయం కల్పించాలని వృద్ధాశ్రమం స్థాపించి వారి సంరక్షణ బాధ్యతలు వివేకనంద సంస్థ వారు చేపట్టారు. ఈ నాటికి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు పి .వి .ఎన్ . మాధవ మాతృమూర్తులను ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా మాధవ , సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి .ఎం. ఏ . జహీర్ అహ్మద్ , యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీవాత్సవ మొదలైన ప్రముఖులు మాట్లాడుతూ, వృద్ధాశ్రమం నిర్వహించి 12 సంవత్సరాల్లో ఆ మాతృమూర్తులను సొంత తల్లిదండ్రుల వలె సంరక్షిస్తూ, బంగారు వస్తువులను చేయిస్తూ, ఆధ్యాత్మిక యాత్రలకు, సినిమాలకు, పార్కులకు వారి బాగోగులను చూసుకుంటున్న సంస్థ వారిని అభినందించారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా భగవాన్ రామకృష్ణ పరమహంస వారి చిత్రపటానికి పూలమాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు భానోజీ రావు, అప్పలకొండ మరియు మహిళా సభ్యులు సుజాత, రత్న, ఉమాదేవి మొదలైన వారు పాల్గొన్నారు.

## ఇరుముడి మహోత్సవం...

భక్తులతో శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శివోహం....



**పెబ్బేర్ మున్సిపాలిటీ ఫిబ్రవరి/ 19 (సి కే న్యూస్)**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర దేవస్థానం ప్రాంగణంలో ఈరోజు ఇరుముడి మహోత్సవం కార్యక్రమం లో 130 మంది శివ స్వాములు ఇరుముడి కట్టడం జరిగింది. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానం కొరకు విడివిడిగా విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయినాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ గౌనీ బుచ్చారెడ్డి, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి, గురు స్వామి నరసింహ ,గురు స్వామి మైసూర్, గురు స్వామి గోనెల వెంకటేష్, శివ అగ్ర గురు స్వామి,మన్యం గురు స్వామి, మరియు శివ భక్తులు పాల్గొని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి.

**సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి.**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**

**ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**లక్ష్మీదేవిపల్లిలో అనాథలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవిఅని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించే వారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరక్టర్ పీపీ వేంకటేశ్వర రావు కు గుర్తింపు కార్మిక సంఘం నాయకుల సన్మానం.

- సింగరేణి అభివృద్ధి కి కొత్త బాయిలు తీసుకురండి-
- గుర్తింపు సంఘం నాయకుల ఆకాంక్ష.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**సింగరేణిలో నూతనంగా డైరెక్టర్ పి పి బాధ్యతలను చేపట్టిన కొప్పుల వెంకటేశ్వరరావును గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. గతంలో ఆయన పీవీకే గని మరియు వికె 7 గని ఏజెంట్ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి నేడు సింగరేణిలో అత్యున్నత డైరెక్టర్ పదవిని చేపట్టడం పట్ల ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ బ్రాంచ్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కి కొత్త బొగ్గుబావులు తీసుకురావడానికి కృషి చేసి సింగరేణి నీ మరింత అభివృద్ధి పరచాలని నాయకులు కోరారు. సంస్థలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి. వీరస్వామి, కేజీఎం ఏరియా మరియు కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శులు కామ్రేడ్ ఎస్. వి. రమణమూర్తి, కామ్రేడ్. జె.గట్టయ్య, కే జి ఎం ఏరియా మరియు కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కామ్రేడ్ కత్తెర్ల రాములు, కామ్రేడ్ క్రిస్టఫర్, కే జి ఎం ఏరియా ఆఫీస్ బేరర్స్ కామ్రేడ్ ఎస్ నాగేశ్వరావు, కామ్రేడ్ సందేబోయిన శ్రీనివాస్, వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ మధు కృష్ణ, కార్పొరేట్ ఏరియా సివిల్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ జే. రమేష్ , మరియు కార్పొరేట్ ఏరియా ఆఫీస్ బేరర్ నితిన్ కుమార్ హాజరై సన్మానించారు.

## నిరంతర విద్యుత్ అందించాలి..




- త్రాగునీటి సరఫరా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి..
- ఎన్నికల కోడ్ ముగిశాక రేషన్ కార్డ్ ల పంపిణీ..
- ఎరువుల కొరత లేకుండా చూడాలి..
- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి..
- టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,** అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంతరాయం లేకుండా విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన మరియు రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియ ల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,, సంబంధిత జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎం ఏ ఓ లు, ఎంసీఎస్లు, డిఇలు మరియు మిషన్ భగీరథ మరియు విద్యుత్ శాఖ ఏఈలతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. ప్రజల గృహ మరియు వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులో కు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా పార్షియల్ సబ్ డివిజన్ మార్కింగ్ ఆప్షన్ అందుబాటులోకి వచ్చినందున తాసిల్దారులు మరియు మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల మార్కింగ్ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా ఎంత అందుబాటులో ఉంది ఎంత అవసరం పడుతుందో తగిన నివేదికల సమర్పించాలని, రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో డేల చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగు అవసరాలకు నీరు అందేలా ఇరిగేషన్, మండల వ్యవసాయ అధికారులు మరియు తాసిల్దార్లు సమన్వయంతో పర్యవేక్షించి చివరి రైతులకు కూడా సాగునీరు అందేలా చూడాలి అన్నారు. జిల్లాలో రైతు భరోసా ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు మండల మరియు జిల్లాస్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో త్రాగునీటి అవసరాలకు సరిపడా నీరు ఉందని కలెక్టర్ అన్నారు. త్రాగునీటి సరఫరా లో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు మరియు పంచాయతీ సెక్రటరీలు ఏ వార్డులో ఏ పంచాయితీలో త్రాగునీటి సరఫరాకు సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకులను ప్రతినెల రెండు సార్లు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఎంపీలు తమ పరిధిలోని పాత మోటర్లు బాగు చేసి వాటిని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి గ్రామంలో 10 శాతం మోటర్లు ఘనంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చేతిపంపులు ఎక్కడైతే రిపేరు ఉన్నాయో గుర్తించి వాటిని రిపేర్లను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ ఎన్నికల అనంతరం చేపడతామని కలెక్టర్ అన్నారు. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ ల స్థాపన కొరకు స్థల గుర్తింపును త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.

# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి..

**- విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది.**

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,** విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి,పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపు తుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు . భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృథా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% ఉత్తీర్ణత కు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్) లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు అని అధికారులు అడిగి, ప్రతిరోజు నమోదు కచ్చితంగా చేయాలని, ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వంట గదిలో రాళ్ల పొయ్యి మీద వంట వండటానికి గమనించిన కలెక్టర్ రాళ్ళకు బదులు ఐరన్ తో చేసిన పొయ్యిలను ఉపయోగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మునగ మరియు కరివేపాకు ను వంటలలో ఉపయోగిస్తున్నారా అని అధికారులను అడిగి, విద్యార్థులకు ఆహారంలో వీటిని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి వంటలో ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణం మరియు రెండు బిల్డింగుల మధ్య రేకుల షెడ్డు నిర్మాణం ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎంఈఓ ద్వారా సైన్స్ ల్యాబ్ మరియు రేకుల షెడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, ఎంపీడీవో చలపతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన ముప్పారం రైతులు.



**సి కె న్యూస్ ఫిబ్రవరి 19 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

రైతులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించిన ఎమ్మెల్యే కడియం, పది రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ.

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ రైతులు పలువురు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. ముప్పారం శివారులోని రైతుల భూములలో ఫారెస్ట్ అధికారులు ఎలాంటి గెజిట్ నోటిఫికేషన్ లేకుండా వారి ఇష్టారీరితిన రైతుల భూములలో చెట్లు నాటారు. ఆ భూములపై రైతులకు గతంలో నుండే పట్టా పాసుపుస్తకాలు ఉండి, పూర్తి యాజమాన్య హక్కులు కలిగి ఉన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం రైతుభరోసా కూడా రైతుల ఖాతాల్లో పడుతుంది. ఫారెస్ట్ అధికారులు రైతులను సాగు చేసుకొకుండా అడ్డుకోవడంతో రైతులు గతంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే కడియం ఆదేశాలతో ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేసి హద్దులు నాటడం జరిగింది. అయిన ఫారెస్ట్ అధికారులు మళ్ళీ రైతులను సాగు చేసుకొనివ్వకుండా అడ్డుకోవడంతో రైతులు మరొకసారి బుధవారం హనుమకొండ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. రైతుల సమక్షంలోనే ఎమ్మెల్యే కడియం జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి సమస్యను తెలుపగ పది రోజులలో రైతుల సమస్య పరిష్కరమయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. దీంతో హర్షం వ్యక్తం చేసిన రైతులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్యామల రమేష్ రెడ్డి, ముప్పారం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోతి సాంబరాజు గౌడ్, కొరివి సతీష్, పలువురు రైతులు ఎతిరాజుల మల్లయ్య, పొన్నవేయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సరీ కార్మికులు.

**ఐక్య పోరాటాల ఫలితంగా కనీస వేతనాలు అమలు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**

సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస వేతనాలను జీవో ప్రకారం చెల్లించుటకు, 8.33 బోనస్ అమలు, సీఎం పీఎఫ్ సౌకర్యం, హాస్పటల్ సౌకర్యం మరియు బ్యాంకు జీతాలు అమలు చేయుటకు నిర్ణయించి మార్చి ఒకటో తేదీ నుండి అమలుకు సర్క్యులర్ విడుదలకు కృషిచేసిన సింగరేణి ఫారెస్టరీ అధికారులకు ఏఐటీయూసీ నాయకులు, నర్సరీ కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం నాడు కొత్తగూడెం సింగరేణి నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి నారు.ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణఫర్ లు పాల్గొని మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో కాంట్రాక్ట్ కార్మికులకు సరైన సౌకర్యాలు లేకుండా,కనీస వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏఐటీయూసీ తో పాటు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని అనేక పోరాటాలు చేసిన ఫలితంగా,అలాగే 2022లో జేఏసీగా 18 రోజులు సమ్మె చేసి చట్టబద్ధమైన ఒప్పందం చేసుకున్న ఫలితంగా నేడు సింగరేణి యాజమాన్యం నర్సరీ కార్మికులకు మార్చి ఒకటో తేదీ నుండి జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించుటకు ఇతర సౌకర్యాలు కల్పించుటకు సర్కులర్ ను విడుదల చేశారని తెలిపారు. అందుకు కృషిచేసిన సింగరేణి డైరెక్టర్స్ కు మరియు ప్రత్యేకంగా సింగరేణి ఫారెస్ట్ అధికారులకు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం- ఏఐటియుసి తో ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి మరియు నర్సరీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి యాగం ప్రచారంలో భాగంగా గుండాల కాలనీలో విస్తృత ప్రచారం.

**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.**



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**అల్లూరి జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలోని మార్చి 12 నుంచి 23 వరకు నిర్వహించే శ్రీ అష్టలక్ష్మి యాగం కార్యక్రమం ప్రచారంలో భాగంగా ఈరోజు అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్యులు స్వామీజీ గుండాల కాలనీలో స్థానిక సెంటర్లో గల ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో స్థానికులతో, లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని స్థానికులకు సూచించారు. అంతే కాకుండా ఆడవాళ్ళ కోసం సుమంగళి యాగం, కుంకుమార్చన, పిల్లల కోసం హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చార్యులు స్వామీజీ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండి రాము ఉప సర్పంచ్ తోట శశికుమార్, గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు,( రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) ముదునూరి జగన్నాథ రాజ్, రాసాల నరసింహారావు, ఎడ్ల సత్యనారాయణ, గంపల హరినాథ్, రాసాల రాంబాబు, ఏసు పాక వెంకటేశ్వర్లు, ఎర్ర గొర్ల నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి:ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం సీ కే న్యూస్ ఫిబ్రవరి 19: జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా బుధవారం ఎస్పీ భద్రాచలం మరియు నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అ వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

# తండ్రిని కోల్పోయిన కూతుళ్లకు ఆసరాగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్..



పాలకుర్తి ఫిబ్రవరి 19 సీ కే న్యూస్ కోల రాము )పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన కర్ణకంటి రాజేష్ (బైక్ మెకానిక్) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కేజీలబియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను దాత: యాట మల్లేశ్ (నాని దాబా) సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి మరియు మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి.

# అసంక్రమిత వ్యాధుల సర్వే ని పరిశీలించిన...సంచారా చికిత్స కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్. రఘు.



ఎమ్మిగనూరు గ్రామీణ, సీ కే న్యూస్ ఎమ్మిగనూరు మండలం,దైవందిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో జరుగుచున్న అసంక్రమిత వ్యాధుల సర్వే ని

బుధవారం సంచారా చికిత్స కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్. రఘు పరిశీలించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ సంబంధిత క్యాన్సర్ వ్యాధి పరీక్షలు చేయించుకుని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, తగిన సలహాలు, చికిత్సలు తీసుకోవడం వల్ల ద్వారా భవిష్యత్తులో జరిగే దుష్పరిణామాలను నివారించుకోవచ్చన్నారు. ప్రస్తుతం మన జీవన విధానంలో ఆరోగ్య అలవాట్లు మారుతున్న నేపథ్యంలో నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ మొదలైన అసంక్రమిక వ్యాధులు అధికంగా వస్తున్నాయన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ఒక బృందంగా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి, 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ప్రాథమిక పరీక్షలు నిర్వహించలాన్నారు. వ్యాధి నిర్ధారైన వ్యక్తులను సంబంధిత డాక్టర్లకు వైద్య చికిత్సల నిమిత్తం చూపించాలన్నారు.. అలాగే 18 సంవత్సరాలు పైబడిన వారికి మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్. మహేష్ ప్రసాద్ , సామాజిక ఆరోగ్య అధికారి చంద్రకళ,ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశా కార్యకర్తలు, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్

సీ కే న్యూస్ కనిగిరి ఫిబ్రవరి 19:మిరప పంట సాగు చేసిన ప్రతి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలవుతున్న ఇప్పటివరకు రైతుకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పెట్టుబడి సాయం కింద 20 వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు. రైతులకు ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని,మిరప రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో మిర్చి ధర క్వింట 21 వేల నుంచి 27 వేల వరకు మద్దతు ధర ఉంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక 8 వేల నుంచి 10వేల లోపే ఉందని కూటమి ప్రభుత్వం రైతులని పూర్తిస్థాయిలో దగా చేస్తుందని విమర్శించారు.

# ఏజెన్సీలో రోటరీ సేవలు అభినందనీయం.

- ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు.
- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 30 మందికి కుట్టు మిషన్ల పంపిణీ.....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 19, భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ ద్వారా ఎంతో మంది చేయూతని పొందుతున్నారని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో భద్రాచలం పట్టణంలోని 30 మంది మహిళలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ ఆయుర్వేదిక వైద్య నిపుణులు కే ఎం ఎల్ రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం బూర్గంపాడు పరిసర ప్రాంతాలలో ఆరో ప్లాంట్లను నిర్మించడం వంటి ఎన్నో అద్భుతమైన సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ నిర్వహిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భద్రాచలం లో విపత్తుల సంభవించినప్పుడు ప్రభుత్వాలతో పనిలేకుండా స్వచ్ఛంద సంస్థలే ముందుకు వచ్చి అనేక రూపాలలో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు నిత్యవసర వస్తువులను అందించటం అభినందనీయ మని అన్నారు. భవిష్యత్తులో రోటరీ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కూడా ఉండేలాగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. అనంతరం రోటరీ క్లబ్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి రోటరీ క్లబ్ చేయూతని అందిస్తుందని అందులో భాగంగా మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. మహిళలు రోటరీ క్లబ్ బంధించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయంగా తమ కాలపై తాము నిలబడి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గత 20 సంవత్సరాలుగా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో రకాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ గోదారి వరదల సందర్భంగా ఏజెన్సీ వ్యాప్తంగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమం నిర్వహించేందుకు రోటరీ క్లబ్ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

అనంతరం రోటరీ క్లబ్ రివర్ సైడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఫాస్ట్ ప్రెసిడెంట్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ భద్రాచలం సెక్రటరీ ధనకొండ రాఘవయ్య ధనకొండ ప్రసన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ భీమవరపు వెంక రెడ్డి బొమ్మతుల రాజీవ్ అరికెల తిరుపతిరావు రోటర్ క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ సంపత్ తదితరులు పాల్గొన్నారు

# తరలిస్తున్న గంజాయినీ పట్టుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు.



- కారు స్వాధీనం,వ్యక్తి అరెస్ట్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 19, మణుగూరు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అనుమానిత వాహనాల తనిఖీలో భాగంగా స్థానిక హనుమాన్ టెంపుల్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్ర, ఒరిస్సా బోర్డర్ నుంచి బెంగళూరు కు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ టీమ్స్ మణుగూరు లోని రథంగుట్ట అర్బన్ పార్క్ వద్ద తనిఖీలు చేపట్టారు. అనుమానంగా వచ్చి నటువంటి టాటా సఫారీ కారును తనిఖీ నిర్వహించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని తూకం వేయగా 64 కేజీలుగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు టాటా సఫారీ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ను స్వాధీన పరచుకుని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న వాటి విలువ కలిపి రూ. 19.10 లక్షలు గా ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరమ్ చంద్ తెలిపారు. అరెస్టు కాబడిన వ్యక్తి కేరళ కు చెందిన మహ్మద్ జమీర్ గా ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ రాజిరెడ్డి, ఎస్.ఐ లు గౌతమ్, కిషోర్ బాబు, సిబ్బంది హబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, ప్రసన్న, శ్రీను, ఆంజనేయులు, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు. గంజాయి పట్టుకున్నటువంటి అధికారులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య అభినందించారు.

# గుత్తా అనంతరామయ్యకు నివాళులర్పించిన తల్లాడ కాంగ్రెస్ నాయకులు..

తల్లాడ,ఫిబ్రవరి 19 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి ఏనుకూరు మండలంలోని జన్నారం గ్రామానికి చెందిన గుత్తా అనంతరామయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, అన్నారుగూడెం మాజీ విడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, యల్లంకి వెంకటేశ్వరరావు, తవిడిశెట్టి యుగంధర్, గుమ్మ వలరాజు, గోపాలపేట నాయకులు నున్నా చిన్న తిరుమలయ్య, ఉన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

ఫిబ్రవరి 20 ( సీ కే న్యూస్) చేగుంట చేగుంట మండలం వడియారంలో బుధవారం నాడు చెగుంట పోలీస్, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సు,నిర్వహిస్తూ న, ఇటీవల కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు,యువత కు జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాంబాబు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని వడియారం గ్రామం లో విద్యార్థులకు, యూవతి, యూవకులకు, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో ఎక్కువగా డిజిటల్ అరెస్టు బాధితులు వుంటున్నారని దీనిని నివారించేందుకే విద్యార్థులను, యూవతి, యూవకులకు చైతన్యపరచాలని లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్య%శీ%గా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరని, డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే %షుషు. ఎుఎవతీుతీుఅఎవ. స్త్రశీజ.అఅ%, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏఎస్సై రాంబాబు, కానిస్టేబుల్ విద్యార్థులు, యూవతి యూవకులు తదితరులు పాల్గొన్నారు




# ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా వామపక్షాల ఆందోళన.

**కార్పొరేట్లకు రాయితీలు పేదలపై భారాలా!**

**తెలంగాణకు నిధులు రాబట్టడంలో బిజెపి ఎంపీలు, మంత్రులు వైఫల్యం.**

**భద్రాచలం ను జల సమాధి చేసేందుకే పోలవరం కు నిధులు పెంచిన కేంద్రం.**

**కేంద్రంపై వామపక్ష నాయకుల ఫైర్.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజా పంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పందా జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మికులు, రైతాంగం ,పేదల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చిందని ఆ కోడ్ లనురద్దు చేసే ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం దారుణమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కు నిధులు కోత విధించిందని అనేక సంవత్సరాలుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని పోరాడుతున్నప్పటికీ ఈ బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదని అన్నారు. దేశమంటే మట్టికాదో ఈ దేశమంటే మనసులో అని పార్లమెంటులో ప్రస్తావించిన నిర్మల సీతారామన్ కు బిజెపి కి ఈ దేశంలోని సామాన్య ప్రజలు మనుషులు కాదని కార్పోరేట్లో మాత్రమే వారి దృష్టిలో మనుషులని అందుకే కార్పొరేట్ ల కోసం 10 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఒక్క రూపాయి కూడా నిధులు ప్రకటించలేదని తెలంగాణలో గెలిచిన 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు. నిధులు రాబట్టటం లో బిజెపి ఎంపీలు మంత్రులు, వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ సాధన పల్లి సతీష్ కుమార్, ప్రజా పందా మాస్ లైన్ నాయకులు శివకుమార్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, ఎన్ నాగరాజు,డి రాఘవయ్య, కే శ్రీనివాస్, భూపేంద్ర, అజయ్ కుమార్, ఎన్ వి ఎస్ నారాయణ, ఏ రత్నం, జి రాధా,తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు





**కాంగ్రెస్ జిల్లా కార్యాలయం లో పువ్వాళ్ళ, ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె లి పాల్గొన్న మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ తదితరులు**

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎంపీ క్యాంపు కార్యాలయంలో కేక్ ను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పద్మశ్రీ వనజీవి రామయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి ఈ సందర్భంగా వారు ప్రసంగించారు. ఎంపీగా రఘురాం రెడ్డి జిల్లాలో చెరగని ముద్ర వేస్తున్నారని అన్నారు.

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అశేష మెజారిటీతో గెలిచిన ఎంపీ రఘురాం రెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులో గళం విప్పి ప్రశ్నిస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ..: గొప్ప విద్యావేత్త అయిన రఘురాం రెడ్డి .. కొత్తగూడెం ఎయిర్ పోర్ట్, ఖమ్మంలో అతిపెద్ద గ్రంథాలయం, ఇతర అభివృద్ధి పనుల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నిరంతరం ప్రజల బాగుకోసం పరితపిస్తున్నారని చెప్పారు.

పలు సేవా కార్యక్రమాలు..: ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దతండా, కరుణగిరి మానసిక వికలాంగుల కేంద్రాల్లో కార్పొరేటర్ ఎండి ముస్తఫా రఫీదా బేగం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో..:

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సీనియర్ నాయకులు సోమనాథం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, మట్టె గురవయ్య, కార్పొరేటర్లు, సీనియర్ న్యాయవాది స్వామి రమేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఐతం రవీందర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, యాస వెంకటేశ్వరరావు, మచ్చా రామారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, నాయకులు దీపక్ చౌదరి, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, కాంగ్రెస్ మహిళా, యువజన సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పైలట్ ప్రాజెక్ట్ గా నూతన ఉద్యోగుల నియామక ప్రక్రియలో డిజిటలైజేషన్ పై అవగాహన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**మణుగూరు ఏరియా జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నాడు సింగరేణిలో కొత్తగా నియమాకం కాబోయే ఉద్యోగుల వివరాలను డిజిటలైజేషన్ ద్వారా నమోదు చేయడానికి ప్రక్రియ చేసిన ప్రే – హిరింగ్ కార్యక్రమం మొట్టమొదటి సారిగా మణుగూరు ఏరియాలో నిర్వహించారు.సింగరేణిలో కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగుల నియామక ప్రక్రియ డిజిటలైజేషన్ లో భాగంగా మణుగూరు ఏరియాను పైలట్ ప్రాజెక్ట్ గా సింగఎర్ణి యాజమాన్యం ఎంపిక చేసినది. దీనిలో భాగంగా ఏరియా డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్పొరేట్ నుంచి డిజిఎం(ఎస్ ఏ పి ) ఎస్ వెంకటేశ్వర్లు మణుగూరు ఏరియా సంక్షేమ అధికారులు మరియు సంబంధిత సిబ్బందికి డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా కారుణ్య నియామకం ద్వారా బదిలీ వర్కర్ నియామకానికి ముందు వివరాలను నమోదు చేయడానికి సింగరేణి వ్యాప్తంగా డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా ఎస్ ఏ పి హెచ్ ఆర్ లో కొత్త నిబంధన సృష్టించబడింది.

డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ప్రాసెస్ మైన్/డిపార్ట్‌మెంట్ స్థాయిలో డిపెండెంట్ ఉద్యోగానికి అభ్యర్థిని ప్రతిపాదించినప్పటి నుంచి యూనిట్ లెవెల్ అధికారులు మొదలుకొని ఏరియా స్థాయిలో అధికారులు ఎంక్వైరీ పరిశీలిన అనంతరం తదుపరి ఏరియా హాస్పిటల్ నందు మెడికల్ గా ఫిట్ అయి మరల వారి యొక్క వివరాలు ఓ ఎస్ ఎల్ ( ఓవరాల్ సీనియారిటీ లిస్ట్ ) కార్పొరేట్ లో అప్లోడ్ చేస్తారు. తదుపరి కార్పొరేట్ ఉత్తర్వులు అనుసరించి ఆయా ఏరియాలలో పోస్టింగ్ ఆర్డర్స్ ఏరియా నందు జనరేట్ చేయబడి ఉద్యోగికి సంబంధిత గని/ డిపార్ట్మెంట్ పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వబడును. చివరగా యూనిట్ లెవెల్ లో ఉద్యోగి రిపోర్టింగ్ అనంతరం ఉద్యోగుల యొక్క పూర్తి వివరాలతో కూడిన బయో డేటా నమోదు ప్రక్రియ చేయబడుతుంది. సింగరేణి వ్యాప్తంగా ఇట్టి కార్యక్రమం అమలు కొరకై మొదటగా ఇట్టి కార్యక్రమాన్ని మణుగూరు ఏరియాలో పైలట్ ప్రాజెక్ట్గా ది. 01.02.2025 నుండి అమలు చేయబడుతోంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డివై.పిఎం కార్పొరేట్( ఎస్ ఏ పి ) సత్యనారాయణ , డివై.పిఎం, కార్పొరేట్ ( ఎస్ ఏ పి) శ్రవణ్ , డివై.పిఎం పి.బి. అవినాష్ , సీనియర్ పిఓలు వి రామేశ్వర రావు, ఓంకార్ బాపు, డి.నరేశ్, మేనేజ్మెంట్ ట్రైనీ ( పర్సనల్) సాయి శ్వేత ,ఎస్ చంద్రకిరణ్ , అరుణ్ తేజ , వంశీ కృష్ణ మరియు అన్నీ విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సింగరేణి విజయ పతాక ఎగురవేయాలి.

**జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**మణుగూరు ఏరియాలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 23 వరకు జరుగు కోల్ ఇండియా టోర్నమెంట్ కి సెలెక్ట్ అయిన సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 19 వరకు 10 రోజుల కండిషినల్ కోచింగ్ క్యాంప్ బుధవారం నాడు పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించబడినది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ శిక్షణ కోసం వివిధ ఏరియాల నుండి విచ్చేసిన 30 మంది ఉద్యోగ క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగిస్తూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయి. అంతే కాదు క్రీడల్లో అత్యంత ప్రతిభను చూపి క్రీడాకారులకు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని గుర్తింపును, గౌరవాన్ని తెచ్చి పెడుతాయి. ఆ స్థాయిలో పేరు తెచ్చుకోవాలంటే సరియైన శిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరం. పోటీలలో మనల్ని మనం ఎక్కువగా ఊహించుకోవడం, ఎదుటి జట్టును తక్కువగా అంచన వెయ్యటం కోరి అపజయాన్ని ఆహ్వానించడమే. అవుతుంది. కాబట్టి క్రీడా మెళకువలు ఆకళింపు చేసుకొని సమయస్ఫూర్తితో ఆడితే తప్పక విజయం సిద్ధిస్తుంది. కాబట్టి, అనుభవజ్ఞులైన కోచ్ లో ఉద్యోగ క్రీడాకారులకు అథ్లెటిక్స్ శిక్షణ ఇప్పించారు. ఫిబ్రవరి 22 నుండి ఫిబ్రవరి 23 వరకు కార్పొరేట్, కొత్తగూడెంలో నిర్వహించ బడునున్న కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు.

అనంతరం ఈ కార్యక్రమ సభాధ్యక్షులు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు అనేక రీజినల్ కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడి మణుగూరు ఏరియాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆదేశం మేరకు క్రీడాకారులకు అన్నీ రకాల సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడంతో పాటు చక్కని శిక్షణ కూడా ఇవ్వటం జరిగింది కాబట్టి అన్నీ ఏరియాల సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు క్రీడల్లో సమిష్టిగా, సమయ స్ఫూర్తిగా ఆడి కోల్ ఇండియా అథ్లెటిక్ పోటీలలో విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డివై. పిఎం మరియు డబ్ల్యూ పి ఎస్ , %ఫ్త%జి ఏ హానరేబుల్ సెక్రటరీ పి. బి. అవినాష్ , ఏఐటియూసి యూనియన్ నాయకులు పుల్లయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి.కృష్ణం రాజు , అస్సిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్ వెస్లీ, అథ్లెటిక్స్ శిక్షకుడు రమేశ్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్ మరియు ఇతర ఏరియా ఉద్యోగ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా వామపక్షాల ఆందోళన

- కార్పొరేట్లకు రాయితీలు పేదలపై భారాలా!
- తెలంగాణకు నిధులు రాబట్టడంలో బిజెపి ఎంపీలు, మంత్రులు వైఫల్యం.
- భద్రాచలం ను జల సమాధి చేసేందుకే పోలవరం కు నిధులు పెంచిన కేంద్రం.
- కేంద్రంపై వామపక్ష నాయకుల ఫైర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,**

పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజా పంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పందా జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మికులు, రైతాంగం ,పేదల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చిందని ఆ కోడ్ లనురద్దు చేసే ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం దారుణమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కు నిధులు కోత విధించిందని అనేక సంవత్సరాలుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని పోరాడుతున్నప్పటికీ ఈ బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదని అన్నారు. దేశమంటే మట్టికాదో ఈ దేశమంటే మనసులో అని పార్లమెంటులో ప్రస్తావించిన నిర్మల సీతారామన్ కు బిజెపి కి ఈ దేశంలోని సామాన్య ప్రజలు మనుషులు కాదని కార్పొరేట్లో మాత్రమే వారి దృష్టిలో మనుషులని అందుకే కార్పొరేట్ ల కోసం 10 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఒక్క రూపాయి కూడా నిధులు ప్రకటించలేదని తెలంగాణలో గెలిచిన 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు. నిధులు రాబట్టటం లో బిజెపి ఎంపీలు మంత్రులు, వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు జివస్ శంకర్రావు, బిబిజి తిలక్ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ సాధన పల్లి సతీష్ కుమార్, ప్రజా పందా మాస్ లైన్ నాయకులు శివకుమార్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, ఎన్ నాగరాజు,డి రాఘవయ్య, కే శ్రీనివాస్, భూపేంద్ర, అజయ్ కుమార్, ఎన్ వి ఎస్ నారాయణ, ఏ రత్నం, జి రాధా,తదితరులు పాల్గొన్నారు..

# పొదిల పార్వతి కుటుంబానికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సంతాపం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఈ నెల 18న అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బుధవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ప్రసాద్ రెడ్డిని చూసి పొదిల పాపారావు కన్నీరు పెట్టుకోగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ హోమ్స్ శ్రీనివాస్ రెడ్డి, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు, తాళ్లూరి రాము, విప్లవ్ , ప్రసాద్ , ఉపేందర్, సమీరా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన వీల్ చైర్ క్రికెటర్లు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా తెలంగాణ వీల్ చైర్ క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు.. బుధవారం సాయంత్రం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ పై అభిమానంతో ఇక్కడిదాకా వచ్చి కేక్ కట్ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారులు షేక్ సమీరుద్దీన్, బి.రాము, జె.సురేష్, సిహెచ్. శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాపా నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఎస్సీ సెల్ మండల బాధ్యులు ఆరెంపుల రామయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి.

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,** జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి బుధవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ మీటింగ్ హాల్లో న్యాయవాదులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించు కొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయ వాదులు ఎమ్మెస్సార్ రవిచంద్ర, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి : ఎస్పీ రోహిత్ రాజు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 19,** జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం మరియు నాగారం (పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టుల తో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి, వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపుల ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

## తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 19** తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల శివాజీ విగ్రహానికి పూలమాలవేసి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ శివాజీ భరత జాతి ముద్దుబిడ్డ భారతదేశ చరిత్రలో గొప్ప యోధులు, గెరిల్లా యుద్ధ రూపకర్త, బలమైన నావికాదళం శివాజీ మహారాజ్ ప్రతిష్టమైన నావికాదళం మరాఠాలకు మరింత బలాన్ని పెంచింది ఎందుకు శివాజీ వేసిన బలమైన పునాదులే కారణం విదేశీ దండయాత్రల నుంచి కాపాడడానికి అవి ఎంతగానో ఉపయోగపడ్డాయి ఆ కాలంలో ఏ రాజులకు ఇలాంటి ఆలోచనలు రాలేదు. శివాజీ మహారాజ్ గొప్ప వీరుడు అని అన్నారు .

ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కటికే కృష్ణాజి , యువ సత్త యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కూతలి వేణుగోపాల్ , డాకన్న మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్నం లో హిందూ వాహిని, బజరంగ్ దళ్, ఆర్య కటిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహారాజ్ 395 వ జన్మదిన వేడుకలు

**యువత శివాజీ మహారాజ్ ఆశయాల వైపు నడవాలి...**
**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**





**సి కే న్యూస్ షాద్ నగర్ :ఫిబ్రవరి 19** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా హిందూ వాహిని, విశ్వ హిందూ పరిషత్, బజారంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణ రహదారులపై భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేష్, బిజెపి నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, హిందు వాహిని చెట్ల వెంకటేష్, బిజెపి నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, దేశం కోసం, మంచి కోసం పాటుపడాలని యువతకు పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం వివిధ హిందూ సంఘాల కార్యకర్తలు చిన్నారుల్లో తలసెమియా బాధితుల కోసం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రెండు మిస్సింగ్ కేసులును ఛేదించిన విశాఖ నగర పోలీసులు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 19 :** విశాఖ నగరంలో ఎం.వీ.పీ పోలీస్ స్టేషన్, పి.యమ్.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన రెండు వేర్వేరు మిస్సింగ్ కేసులలో వారి ఆచూకీ కనుగొని, వారి ఇద్దరిని వారి కుటుంబ సభ్యులుకు సురక్షితంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం.వీ.పీ, పి.యమ్.పాలెం పోలీసులను అభినందించారు.

## స్వగ్రామం చేగొమ్మలో ఘనంగా ఎంపీ రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు...



**సి కె న్యూస్ ప్రతినిధి:** కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ.... పూర్వం మన చేగొమ్మ గ్రామంలో నివసించిన రామసహయం సురేందర్ రెడ్డి ముద్దుల తనయుడే రఘురాంరెడ్డి అని,ఈ గ్రామంలో జన్మంచిన వ్యక్తి మన జిల్లాకు ఎంపీ గా భాద్యతలు నిర్వహించడం మన గ్రామస్థుల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.గతంలో గ్రామంలో వారి హయాంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని, ప్రస్తుతం కూడా మరెన్నో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.మన గ్రామానికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్న రామసహాయం కుటుంబానికి మద్దతుగా నిలుస్తూ అన్ని విధాలుగా అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పులిహోర పాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో...నెలకొండ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, చెగోమ్మ మాజీ సర్పంచ్ రెడ్డీమల్ల రవణమ్మ వెంకన్న, మాజీ సర్పంచ్ నర్రా సితారాములు, మాజీ ఉప సర్పంచ్ బత్తుల నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు బోలికొండ శ్రీనివాస్, మల్లిడి సత్యనారాయణ,మద్దినేని వెంకన్న కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జన్మదిన వేడుక జయప్రదం

"మండల వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీ.."
"శివాజీ ధైర్య సాహసాల గూర్చి మరో మారు గుర్తుచేసిన నేటి యువత.."
"పోరాట యోధుల చరిత్రను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి బాధ్యత.."



**"వెంకటాపురం సికే న్యూస్ ప్రతినిధి ముల్తానీ"** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.. శివాజీ ధైర్య సాహసాల గురించి నేటి యువత మరో మారు గుర్తు చేసుకున్నారు.. ఈరోజు మనం స్వేచ్ఛ జీవితాన్ని అనుభవిస్తున్నాము అంటే దానికి కారణం ఎంతోమంది పోరాటయోధులు, వారి సమయాన్ని దేశ భవిష్యత్తు కోసం త్యాగం చేశారు కాబట్టే ఈరోజు మనం దేశంలో బానిస సంకెళ్లను తెంపుకొని గర్వంగా తల ఎత్తుకొని బ్రతక గలుగుతున్నాం అంటూ వెంకటాపురం మండలంలోని యువత వీధుల్లో బహిరంగ ర్యాలీలో ప్రస్తావించారు.. ఎంతోమంది పోరాట యోధుల ప్రాణం త్యాగం వలన వచ్చినటువంటి ఈ స్వేచ్ఛ జీవితాన్ని మనం వృధా చేయకూడదు, మన భవిష్యత్తు కోసం ప్రాణ త్యాగం చేసిన యోధుల ఆత్మ, శాంతించాలి అంటే" కనీసం మన బాధ్యతగా మత్తు పదార్థాలను వీడి రానున్న భవిష్యత్ తరాలకు పోరాట యోధుల చరిత్రను కదలుగా చెప్పి. పలు రకాల మానసిక సమస్యల ద్వారా అంధకారంలోకి వెళ్తున్న యువతను చైతన్యం పరచాలని వారు ప్రస్తావించారు.. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ప్రముఖుల కుమారులతో పాటు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అంత ఐక్యమత్యంతో చత్రపతి శివాజీ పుట్టినరోజు వేడుకలను జయప్రదం చేశారు..

# శ్రీ శ్రీ జ్ఞాన మందిర్ స్కూల్ లో హిమోగ్లోబిన్ పరీక్షా శిబిరం




జవహర్ నగర్ లోని శ్రీ శ్రీ జ్ఞాన మందిర్ స్కూల్ లో బుధవారం జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ ల సంయుక్త ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు ఉచితంగా హిమోగ్లోబిన్ శాతం పరీక్షా శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు డాక్టర్ లలిత రామన్, కే.పురుషోత్తం, ప్రిన్సిపాల్ ఈ.శైలజ మాట్లాడుతూ శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ప్రారంభించిన ఈ ఉచిత పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులకు యోగ, ధ్యానము, సుదర్శన క్రియ నిర్వహిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులందరికీ రాగిజావా, పండ్లు చిరుధాన్యాలను అందజేస్తామన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం కూడా బాగుండాలనే ఉద్దేశంతో ఈరోజు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తెలుసుకునేందుకు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తహీనత లక్షణాలు కలిగిన విద్యార్థులకు భారత్ వికాస్ పరిషత్ ద్వారా ఉచితంగా ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందజేయడం జరిగిందని చెప్పారు.

రక్తహీనతను అధిగమించడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో వారు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. తమ విద్యార్థుల కోసం శిబిరం ఏర్పాటు చేసినందుకు జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ సంస్థలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో కో ఆర్డినేటర్ బి. నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## మొక్కజొన్న పంటలను క్షేత్ర స్థాయి పరిశీలించిన.. మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి..



'అన్నదాలకు అండగా ఉండాలని ప్రజలకు పిలుపు."
"ఆర్గనైజర్ల వందల కోట్ల అక్రమాల పైన విచారణ చేపట్టాలని డిమాండ్.."

**"వెంకటాపురం మండల ప్రతినిధి ముల్తాని"**
అన్నదాతలకు అండగా నిలవడం సమాజ సామాజిక బాధ్యత అని మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన వాజేడు మండలం లోని ఆరుగుంట పల్లి, వెంకటాపురం మండలం లోని రాచపల్లి, మొట్లగూడెం గ్రామాల్లో సాగు చేసిన మొక్క జొన్న పంటలను క్షేత్ర పరిశీలన చేశారు.ఆరుగుంటపల్లి రైతులు గత సంవత్సరం నుండి సింజెంట మొక్కజొన్న సాగు చేస్తూ దిగుబడి రాక నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు అని అన్నారు. గత ఏడాది ఇదే విత్తనం వేసి దిగుబడి రాక నష్టపోతే నష్టపరిహారం ఇవ్వలేదని వాపోయారని అన్నారు. ఈ ఏడాది కూడా రైతులు వేయబోమని చెప్పినప్పటికి దిగుబడి రాకపోతే నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చినట్టు ఆయన తెలియజేసారు. మాన్ సెంట్, హైటెక్, సింజెంట విత్తన కంపెనీల ఏజెంట్ల మాటలు నమ్మి మొక్కజొన్న పంటలు వేసి తీవ్రంగా నష్టపోయమని రాచపల్లి, మొట్లగూడెం రైతులు తెలిపినారని అన్నారు. రాజకీయ పార్టీల ముసుగులో ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తూ రాజకీయాల్లో కొనసాగడం సిగ్గు చేటన్నారు. రాజకీయాలను వ్యాపారాలుగా మార్చుకొని పబ్బం గడుపుతు న్నట్లు మండిపడ్డారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు కంపెనీ నియమ నిబంధనల ప్రకారం నేరుగా రైతు ఖాతాలోనే వేయాలని డిమాండ్ చేశారు. ఆర్గనైజర్ల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు.మొక్క జొన్న కుంభకోణం పైన సమగ్రవిచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ని కోరినారు. రెండు మండలాల్లోని మొక్కోజొన్న రైతులు కలిసి కట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. నాయకులు కుంజ మహేష్, పాయం రాంబాబు, ప్రవీణ్, పర్శిక సురేష్ మొక్కజొన్న రైతులు ఉన్నారు..

## (దశ దిన) కర్మ కార్యక్రమానికి హాజరైన పలువురు రాజకీయ నాయకులు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి సోదరుడు బండారి వెంకటరెడ్డి గారి సతీమణి బండారి పద్మ గారి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సుధీర్ రెడ్డి, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి గారు.మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రావుల శ్రీధర్ రెడ్డి, నందికంటి శ్రీధర్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,ఈనాడు ఎడిటర్ డి ఎన్ ప్రసాద్ గారు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## కుషాయిగూడ డిపో నందు ఆర్టీసీ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం







**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ డిపో నందు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండి విసి సజ్జన ఆదేశాలతో కుషాయిగూడ డిపోలో ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది పని విధానంలో మెరుగైన నైపుణ్యం కోసం కుషాయిగూడ డిపో అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదతో నడుచుకోవాలి సూచించారు ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలన్నారు శిక్షణ ద్వారా పనిలో నైపుణ్యం పెంపొందించుకోవాలి ఏదైనా సమస్య వస్తే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు ఈ యొక్క కార్యక్రమంలో డిపో మేనేజర్ మహేష్ కుమార్, ఎం ఎఫ్ వ్యాసు, సెక్యూరిటీ విభాగం కె ఎస్ రెడ్డి, డ్రైవర్లు కండక్టర్లు పాల్గొనడం జరిగింది.

## స్వయం ఉపాధి రంగంలో యువత అభివృద్ధి చెందాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్**



**ఫిబ్రవరి 20 ( సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల్ మక్కారాజ్ పేట్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన వై జంక్షన్ ఫ్యామిలీ దాబా ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపాధి రంగాలను ఎన్నుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ మొజామిల్ , యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్, కొండి శ్రీనివాస్, ధాబా హెూనార్ గోగు లోత్ రవి,తదితరులు పాల్గొన్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
గురువారం|తెలంగాణ
20 ఫిబ్రవరి 2025
cknews@gmail.com

Follow:
@cknews

# ముద్దుగుమ్మ కెరీర్ ఖతం అయినట్లేనా...?



ఈ చీరలో వైష్ణవి చైతన్య శైలి షో-స్టాపింగ్‌కు నిర్వచనం

శ్రీలంక నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హిందీ రియాల్టీ షో ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయింది. శ్రీలంకలో టెలివిజన్ రిపోర్టర్‌గా పని చేసిన జాక్వెలిన్ తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. అక్కడ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కానీ ఈ మధ్య కాలంలో ఈ అమ్మడి సినిమాల జోరు తగ్గింది. ముఖ్యంగా ఈమెకు వరుస ఫ్లాప్స్ పడటంతో పాటు, కేసులు చుట్టు ముట్టడంతో కెరీర్ పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. జాక్వెలిన్ కెరీర్ ఖతమేనా అనే చర్చ ప్రారంభం అయింది.ఈ మధ్య కాలంలో జాక్వెలిన్ ఎక్కువగా సోషల్ మీడియాలో కనిపిస్తుంది. సినిమాల్లో అడపా దడపా సినిమాలు చేసినా అవి ప్రత్యేక పాత్రలు, ప్రత్యేక పాటలు మాత్రమే. దాంతో ఆమె కెరీర్‌లో తిరిగి పుంజుకుంటుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతుంది. గత ఏడాదిలో ఈమె చేసిన సినిమాలు తక్కువే ఉన్నాయి. అవి కూడా ఈమెకి పెద్దగా ఆఫర్లు తెచ్చి పెట్టే పరిస్థితి లేదు. ఆ కారణంగానే జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఈ ఏడాదిలో చేసే సినిమాలు ఎన్ని, ఆమెకు దక్కే సక్సెస్‌లు ఎన్ని అనే విషయంలో సందిగ్ధం నెలకొంది. సాధారణంగా ఒక హీరోయిన్ వరుసగా ఫెయిల్యూర్స్‌ను చవిచూస్తే కెరీర్ పరంగా డౌన్ ఫాల్ మొదలు అయినట్లే అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 2009లో మోడలింగ్‌తో కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు సుజోష్ ఘోష్ యొక్క ఫాంటసీ సినిమా అలాడిన్ కోసం ఆడిషన్స్‌కి వెళ్లింది. అక్కడ మొదలైన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ సినీ ప్రస్థానం కంటిన్యూ అవుతూ వచ్చింది. దాదాపు దశాబ్ద కాలం పాటు వరుస సినిమాలు



చేస్తూ వచ్చిన ఈ అమ్మడు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. పలు అవార్డులను రివార్డులను అందుకుంది. అంతే కాకుండా ఆ సమయంలోనే ఎన్నో షోల్లోనూ జాక్వెలిన్ కనిపించి మెప్పించింది. ఈమె నటించిన బాలీవుడ్ కిక్ 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చి అత్యధిక వసూళ్లు రాబట్టింది.హౌస్ ఫుల్ 3తో 2016లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె ఆ తర్వాత కూడా పలు సినిమాలతో సక్సెస్‌లను సొంతం చేసుకుంది. అయితే గత నాలుగు అయిదు సంవత్సరాలుగా ఈమె కెరీర్‌లో సాలిడ్ సక్సెస్ పడలేదు. ఐటెం సాంగ్స్ చేసినా పెద్దగా ప్రతిఫలం దక్కలేదు. దాంతో ఈ అమ్మడికి సినిమాల్లో ఆఫర్లు తగ్గాయి. ముందు ముందు ఈమెకు ఐటెం సాంగ్స్‌లోనూ ఆఫర్లు వచ్చే పరిస్థితి లేదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మళ్లీ బుల్లి తెరపై ఈమె తన ప్రస్థానం మొదలు పెట్టాల్సి ఉంటుందేమో అని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాదిలో కనీసం ఒక్కటి లేదా రెండు సినిమాల్లో అయినా హీరోయిన్‌గా నటించి హిట్ కొడితేనే జాక్వెలిన్ కెరీర్ కొనసాగే అవకాశాలు ఉన్నాయి. లేదంటే కెరీర్ ఖతం అయినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



ఖుషీ కపూర్ స్టైల్ మిమ్మల్ని స్టీల్ చేయనివ్వదు

# ఈ మ్యాజిక్ జరిగితే మామూలుగా ఉండదు..!



యానిమల్ సినిమాతో పాన్ ఇండియా హిట్ అందుకున్నాడు బాలీవుడ్ స్టార్ రణ్ బీర్ కపూర్ అంతకుముందు కూడా రణ్ బీర్ హిట్ సినిమాలు చేసినా యానిమల్ సినిమా ఇంపాక్ట్ రాలేదని చెప్పొచ్చు. సందీప్ వంగ రాసుకున్న కథకు రణ్ బీర్ కపూర్ జస్ట్ జీవించేశాడు అంతే.. అందుకే ఆ సినిమా బాలీవుడ్ బాక్సాఫీస్ ని షేక్ చేసింది. యానిమల్ తర్వాత యానిమల్ పార్క్ అంటూ మరో సినిమా కూడా ఉంటుందని టాక్. రణ్ బీర్ కపూర్ ప్రస్తుతం రామాయణ్ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాతో పాటు మరో రెండు సినిమాలు లైన్ లో ఉన్నాయి.ఇదిలా ఉంటే టాలీవుడ్ క్రేజీ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ రణ్ బీర్ తో సినిమా ప్రయత్నాలు చేస్తున్నాడని టాక్. రణ్ బీర్ తో పూరీ సినిమానా ఇది జరిగే ఛాన్స్ ఉందా అని అనుకోవచ్చు. టాలీవుడ్ లో ఒకప్పుడు ఇండస్ట్రీ రికార్డులు కొల్లగొట్టాడు పూరీ జగన్నాథ్. అలాంటి డైరెక్టర్ ఇప్పుడు పూర్తిగా ఫాం కోల్పోయాడు. ఇస్మార్ట్ శంకర్ తో హిట్ ట్రాక్ ఎక్కినట్టు అనిపించినా ఆ తర్వాత వచ్చిన లైగ్గ్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలు షాక్ ఇచ్చాయి.పూరీతో సినిమా అంటే స్టార్స్ అంతా

భయపడే పరిస్థితికి వచ్చింది. ఐతే పూరీ ఇప్పుడు ఏకంగా యానిమల్ స్టార్ కి గురి పెట్టాడని టాక్. తాను రాసుకున్న ఒక కథను రణ్ బీర్ కి వినిపించాడట పూరీ. రణ్ బీర్ కూడా కథకు ఇంప్రెస్ అయినట్టు తెలుస్తుంది. ఐతే సినిమా కన్ఫర్మ్ చేసేందుకు మాత్రం టైం అడిగాడని తెలుస్తుంది. పూరీ జగన్నాథ్ రణ్ బీర్ కపూర్ ఈ కాంబో నిజంగా సెట్ అయితే మాత్రం అదిరిపోతుందని చెప్పొచ్చు.